# వన్స్ ఎగైన్ షాడో




## మధుబాబు

# వన్స్ ఎగైన్ షాడో

రచన

మధుబాబు

---

మధుబాబు పబ్లికేషన్స్

మాచవరం,

విజయవాడ-520 004

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

[*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*]

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

ONCE AGAIN SHADOW

(Serialised in Swathi Weekly)

By

MADHU BAABU

(C) M.B. Publications

ప్రథమ ముద్రణ: 2007

*ఇందులోని పాత్రలు, ప్రదేశాలు, సన్నివేశాలు, సంఘటనలు కేవలం కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కావు.*

డి.టి.పి:

మధులత గ్రాఫిక్స్

అరండల్ పేట, విజయవాడ-2

ముద్రణ:

రమణ ఆఫ్ సెట్ ప్రింటర్స్,

విజయవాడ-3.

# వన్స్ ఎగైన్ షాడో

ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఆలీపురా త్రీ టవున్లో వుండే తన స్టేషన్లో అడుగుపెట్టింది ఎస్సయ్ సుమిత. అప్పటికే అరగంట నుంచీ ఆమెకోసం వెయిట్ చేస్తున్నాడు ఎస్పి సాబ్.

“దిసీజ్ ప్రీ పాస్టరస్... దిసీజ్ రిడుక్యులస్... దిసీజ్ గ్రాస్ నెగ్లిజన్స్ ఆఫ్ యువర్ డ్యూటీ. ప్రభుత్వం నీకు జీతం ఇస్తోంది ఎందుకు? కొత్త చీరెలు కట్టుకుని సినిమాలకు షికార్లకు తిరగటానికా?” ఎస్సయ్ సుమిత వంక ఎర్రబడిన కళ్ళతో వాడిగా వేడిగా చూస్తూ బంబార్డ్మెంట్ మొదలెట్టాడు.

అటెంక్షన్లో నిలబడి తలవంచుకుని, ఆ రోజు తనకు ఎదురయిన అపశకునాలన్నిటినీ వరసగా జ్ఞాపకం చేసుకుంది సుమిత.

“వాట్ డూ యూ థింక్ ఎబౌట్ యువర్ సెల్ఫ్? నా మానాన నేను తిట్టుకుంటూ పోతుంటే తల వంచుకుని నిలబడతావేంటి? చెప్పు సమాధానం” ఉన్నట్లుండి ఎస్ పి సాబ్ గర్జించటంతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చిందామె.

“ఎస్ సర్... నిజమే సర్...” తడుముకోకుండా సమాధానం ఇచ్చింది.

“ఏమిటి? ఏమిటి నిజం? నువ్వు వట్టి డండర్ హెడ్ వనేది నిజమా?” కోపంగా అడిగాడు ఎస్ పి సాబ్.

“ఎస్ సర్.. అది కూడా నిజమే సర్...”

“యువ్వార్ ఎగ్జాక్ట్లీ కరెక్ట్... నువ్వు డండర్ హెడ్ వనే మాట నాకు ఎప్పుడో తెలుసు. ఆవిషయం నీ అంతట నువ్వు ఒప్పుకోవాల్సిన అవసరం లేదు. నేను

అడిగింది అది కాదు. మొన్న రాత్రి నీ ఇలాకాలో జరిగిన బ్యాంక్ దోపిడీ గురించి నువ్వు ఏం చేశావ్?”

స్పీడ్ గా - అతి స్పీడ్ గా పనిచేసింది సుమిత మెదడు.

మూడుకోట్ల ముప్పయ్ లక్షల నాలుగు వందల ఇరవై ఐదు రూపాయలు దొంగిలించబడ్డాయి దర్బార్ బ్యాంక్ లో నుంచి.

“ఇది మన డిపార్ట్మెంట్‌కి పెనుసవాల్ వంటిది. మీరు ఎవరూ ఇందులో వేళ్ళు పెట్టవద్దు. నేనే స్వయంగా ఇన్వెస్టిగేట్ చేస్తాను. ప్రజలందరూ ఆశ్చర్యపడేటట్లు నలభై ఎనిమిది గంటల్లో సాల్వ్ చేసి అవతల పారేస్తాను" అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడాడు ఎస్‌పి సాబ్.

నలభై ఎనిమిది గంటల తర్వాత ఒక ఆర్డినరీ ఎస్సయ్ దగ్గిరికి వచ్చి ఈ విధంగా నోరు పారేసుకుంటున్నాడంటే... ఆయన వల్ల ఆ పని పూర్తి కాలేదని అర్థం. తన అశక్తతని కప్పిపెట్టుకోవటానికి బయలుదేరాడు... అడిగినవాటికి ఒళ్ళు దగ్గిరపెట్టుకుని సమాధానాలు ఇవ్వకపోతే డిసిప్లినరీ యాక్షన్స్ దాకా వెళ్ళిపోతుంది వ్యవహారం.

“సర్... దర్బార్ బ్యాంక్‌కి సంబంధించిన అన్ని వివరాలు ఒక్కటి కూడా వదిలిపెట్టకుండా సేకరించటానికి మన హెడ్ కానిస్టేబిల్ దినూభయ్యాని పంపాను. ఇంకో అరగంటలో ఆ రిపోర్టు తయారవుతుంది. నేనే స్వయంగా మీ దగ్గిరికి వద్దామని అనుకుంటూ వుండగా మీరే వచ్చేశారు.... కూర్చోండి సార్...” పంజాబ్ మెయిల్ మాదిరి స్పీడుగా చెబుతూ, వెనుతిరిగి, వరండాలో నిలబడివున్న ధీనూభయ్యాని బిగ్గిరిగా పిలిచింది సుమిత.

"భయ్యా... యస్పి సాబ్‌కి స్ట్రాంగ్ కాఫీ... పంచదార కొంచెం ఎక్కువ వేస్తే, ఆయనకి చాలా ఇష్టం. అర్జంట్‌గా తెప్పించు. ఆ చేత్తోనే సిగరెట్ ప్యాకెట్ కూడా" అంటూ చకచకా ఆర్డర్స్ పాస్ చేసింది.

ఎస్పి సాబ్ స్పీడ్‌ని చూసి దిగటాలుగా నిలబడిన దీనూభయ్యాలో వెంటనే వచ్చింది చలనం.... "రెండు నిముషాల్లో తీసుకువస్తాను తల్లీ... రెండే రెండు నిముషాలు" అంటూ ఇంకో కానిస్టేబిల్‌ని వెంటబెట్టుకుని అతి వేగంగా రోడ్డు మీదికి వెళ్ళిపోయాడు.

"కూర్చోండి సార్... మీరు కూర్చోండి" అంటూతల పైకెత్తి చూసింది సుమిత.

కరెంట్ కట్ స్టార్టయింది కాబోలు తిరగటం లేదు ఫ్యాన్.

"భంగూమియా... ఓయ్ భంగూమియా" అని గట్టిగా పిలిచింది ఆమె. ఆ స్టేషన్లో పని చేస్తున్న కానిస్టేబిల్స్ అందరిలోకి చిన్నవాడు భంగూమియా...

కరెంట్ పోయిన సందర్భాలలో తాము ఉపయోగించుకునే విసినకర్రను తీసుకుని ఎస్ పి సాబ్ దగ్గిరికి వచ్చి దేవుడి విగ్రహానికి వింజామర వీచినట్టు నెమ్మదిగా విసరటం మొదలుపెట్టాడు. కొంచెంగా శాంతించాడు ఎస్పి సాబ్. దీనూభయ్యా తెచ్చిన కాఫీని తాగి సిగరెట్ పొగను గుండెలనిండా పీల్చుకున్న తర్వాత పూర్తిగా మాయమైపోయింది ఆయన కోపం.

"దారిన పోయే దానయ్యలు ఎవరో చేతులు దురద పుట్టి దొంగతనం చేసి వుంటారనే వుద్దేశ్యంతో అందరి ముందు చాలా గొప్పగా వాళ్ళని పట్టేసుకుంటానని ప్రగల్భాలు పలికాను సమితా... ఆ పని దానయ్యలు చేయలేదుట. గజదొంగ షాడో

చేశాడని అందరూ అంటున్నారు" సగం కూడా కాలకముందే సిగరెట్‌ని కిందపడేసి, ఇంకో సిగరెట్ ని వెలిగించుకుంటూ నెమ్మదిగా అన్నాడాయన.

కోపం వస్తే కిందామీదా చూడకుండా అరవటం, అరిచిన రెండు నిముషాల్లో అన్నీ మర్చిపోయి మామూలుగా మాట్లాడటం ఆయనకు అలవాటు.

అందుకు ఆశ్చర్యపడలేదు గాని, ఎక్కడో బీహార్ లో సంచరిస్తున్నాడని అందరూ చెప్పే ఆ గజదొంగ షాడో తమ పట్టణంలోకి వచ్చేశాడన్న మాటను వినేసరికి ఒక్కసారిగా అదిరిపడింది ఎస్సయ్ సుమిత.

"అయ్యబాబోయ్... షాడో... గజదొంగ షాడో మన సిటీలోకి వచ్చాడా? దర్బార్ బ్యాంక్‌కి కన్నం అతనే వేశాడా? ఎవరు చెప్పారు సార్ మీకు?" వేగంగా కొట్టుకుంటున్న గుండెలతో అడిగింది ఎస్‌పి సాబ్‌ని.

"ఎవరో చెబితే ఇంత టెన్షన్ పడాల్సిన అవసరం లేదమ్మా.... మన అధికారులు చెప్పారు. షాడోని పట్టుకోవటానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన సి.ఐ.డి.లు ఇందాక నా ఆఫీసుకు వచ్చివెళ్ళారు..." ముందుకు వంగి ముఖాన్ని తుడుచుకుంటూ అన్నాడు ఎస్‌పి సాబ్.

కాళ్ళకింద వున్న భూమి రెండుగా విచ్చిపోతున్నట్టు, భూకంపం వచ్చి స్టేషన్ భవనం ఊగిసలాడుతున్నట్టు అనిపించింది సుమితకి. "ఏం చేద్దాం సార్? మనవాళ్ళందర్నీ వెంట బెట్టుకుని వీధుల్లో గస్తీ తిరగటం బాగుంటుందా? తిరగమంటారా?" అస్పష్టంగా అడిగింది.

"యూ డూ వాటెవర్ యూ వాన్ట్... ఆ షాడో మన పరువులు తీయటానికే వచ్చినట్టు నాకు అనిపిస్తోంది. బ్రెయిన్ పనిచేయటం లేదు..." అంటూ కుర్చీలోనుంచి లేచి ఇబ్బందిగా తలవిదిలించాడు ఎస్‌పి సాబ్.

"ఏం సార్... నాతో ఏమైనా చెప్పాలనుకుంటున్నారా?" అంతకు ముందు ఆయన తిట్టిన తిట్లన్నిటినీ మరిచిపోయి అనునయంగా అడిగింది సుమిత.

"ఎస్... దర్బార్ బ్యాంక్ దొంగతనం కేసు నీకు హేండోవర్ చేస్తున్నాను. గజదొంగ షాడోని పట్టుకోవాలంటే ఒక గుండె చాలదు. రెండో మూడో డెఫినిట్‌గా వుండి తీరాలి. ఏదో ఒకలా ఈ కేసు హేండిల్ చెయ్యాలి. చేస్తావా?" అడగలేక అడుగుతున్నట్టు బేలగా అడిగిన ఎస్‌పి సాబ్‌కి స్మార్ట్‌గా శాల్యూట్ చేసింది సుమిత.

"డెఫినిట్‌గా ఈ కేసును నేను హేండిల్ చేస్తాను సార్... ఈ పని చేసింది ఎవరైనా సరే... ఆ షాడోనైనా సరే తీసుకువచ్చి లాకప్ లోకి నెట్టి మీకు కబురు చేస్తాను. మీరు నిశ్చింతగా వెళ్ళి రండి" అంటూ భరోసా ఇచ్చింది.

"యువ్వార్ ఎ జెమ్ సుమితా... నీలాంటివాళ్ళు వుండటం వల్లే మన డిపార్ట్‌మెంట్ పరువులు కొంతవరకైనా నిలబడుతున్నాయి. ఐ విష్ యూ ఆల్ ది సక్సెస్..." అంటూ స్టేషన్ వెలుపలికి వెళ్ళిపోయాడు ఎస్‌పి సాబ్.

ఆయన వెహికిల్ అవతలికి పోయేటంతవరకూ ఆగి, ఒక్కసారిగా ఆయన ఖాళీ చేసిన కుర్చీలో కూలబడిందామె.

"మీరు అనవసరంగా మాటిచ్చారు మేడమ్... షాడోని పట్టుకోగలిగిన పోలీసు ఇంతవరకూ పుట్టలేదు" విసినకర్రతో ఆమెకు కూడా విసురుతూ చిన్నగా అన్నాడు భంగూమియా అటువంటి మాట ఆలీపురాలో పనిచేస్తున్న ఇతర ఎస్సయ్‌ల ముందుగాని, ఇన్స్‌పెక్టర్ల ముందుగాని అని వుంటే- ఓటికుండమాదిరి ఠప్పున పగిలిపోయి వుండేది అతని తల. ముందు వరుసలో వున్న దంతాలన్నీ విరిగిపోయి వుండేవి.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=486